


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 09-12-2025 పేజీలు : 11

# సర్పంచ్ పదవి ఖరీదు 25.25 లక్షలు

- బహిరంగ వేలంలో పదవుల అమ్మకాలు
- ఎన్నికల నియమావళి పై నోటు వేటు
- ప్రజాస్వామ్యానికి ప్రతిబంధకంగా ఓటర్లు
- హుజూరాబాద్ పై ఉప ఎన్నిక మార్క్

హుజురాబాద్, డిసెంబర్ 08, ప్రజా జ్యోతి :

ప్రజాస్వామ్యానికి ప్రతికగా నిలిచే ఓటు హక్కు విధానం నేడు కరెన్సీ కోరల్లో బందీగా మారింది. ఎవరు ఎక్కువ మొత్తంలో చెల్లిస్తే వారిని విజయం వరిస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఓటు హక్కు విధానాన్ని ఏర్పాటు చేశారు కానీ దీనిని నోటు హక్కు విధానంగా మార్చేస్తున్నారు మన ఓటర్లు. ఓట్లను నోట్లకు అమ్ముకోకుండా ప్రజాసేవ చేసే నిజమైన నాయకుని ఎన్నుకునే ఉద్దేశంతో ఓటు హక్కు విధానాన్ని భారత రాజ్యాంగం కల్పించింది. ఇందుకు విరుద్ధంగా ప్రస్తుత సమాజం ఉండడం బాధాకరం. బహిరంగ వేలాలు, బాండ్ పేపర్లు ఎన్నికలను శాసిస్తున్నాయి. నోట్లకు ఓట్లు అమ్ముకునే ఈ కాలంలో నిజాయితీగల నాయకునికి ఆదరించే పరిస్థితి లేదు. " మా ఇంటికొస్తే నువ్వేమి తెస్తావ్... మీ ఇంటికొస్తే ఏమిస్తావ్ " అన్న చందంగా మారిపోయింది ప్రస్తుత కాలం. ఓటు హక్కు వజ్రాయుధం అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవుల అమ్మకాలను నిరోధించలేకపోవడం విశేషం. గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగంగా వేలంపాట వేసి పదవులను అమ్ముతున్న ఎన్నికల కమిషన్ నిద్రమత్తు వినడం లేదు.

మిగతా 3లో...



# గజ..గజ..



- భారీగా పడిపోయిన కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- చలితీవ్రత పెరిగే అవకాశం - జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన

కరీంనగర్ బ్యూరో, డిసెంబరు 8 :

వామ్మో... ఇదేమి చలి... రెండు, మూడు రోజులుగా చలి వెన్నులో వణుకుపుట్టిస్తోంది. చలికాలం ప్రారంభమైననాటి నుంచి ఇంత చలి లేదు... ఇప్పుడు మధ్యాహ్నం 12 గంటలకు కూడా చలి తీవ్రత తగ్గడం లేదు... ఇప్పుడే ఇలా ఉంటే జనవరి, ఫిబ్రవరిలో చలి తీవ్రత ఎలా ఉంటుందోనంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా జిల్లాలో చలితీవ్రత విపరీతంగా పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతూ ఆది, సోమవారాల్లో 12 డిగ్రీలుగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు చలితీవ్రత తట్టుకోలేకపోతున్నారు. మరో రెండు, మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలితీవ్రత మరింత పెరుగుతుందని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయే అవకాశాలున్నాయంటూ వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

మిగతా 11లో...



# పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రెండ విడత పోలింగ్ జరిగే మండలాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్-08:- పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెండవ విడత పోలింగ్ జరిగే ,జూలపల్లి, ధర్మారం, అంతర్గాం, పాలకుర్తి మండలాల లోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగతా 3లో...

# కాంగ్రెస్‌లో చేరిన రుద్రవరం ఏకగ్రీవ వార్డు సభ్యులు,పలువురు నాయకులు

**వేములవాడ డిసెంబర్ 7:ప్రజాజ్యోతిః**
కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు,ఇటీవల ఏకగ్రీవం అయిన వార్డు సభ్యులు మహేష్,సంపత్ లు సుమారు 25 మందితో కలిసి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నఅభివృద్ధిసంక్షేమపథకలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారుప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచినగుర్తుల అభ్యర్థులకు కేటాయించిన ఓటు వేసి గెలిపించాలని కోరారు తనకు చేయి తిరిగిన వారిని గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధిచెందుతాయనితెలిపరు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు



చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి%శీ%దన్నారు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాం తెలిపారు.

# తైక్వాండోతో ఆత్మస్థైరం పెంపొందించుకోవచ్చు

**-రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు**

**-కనగర్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం వినోద్ కుమార్**

**కోనరావుపేట: డిసెంబర్.08(ప్రజా జ్యోతి):**
తైక్వాండోతో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పాటు క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వేములవాడ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వీర కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో మండలంలోని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య,పల్లవి, వైష?వి, రుచిత,వర్ష,నిత్య,రేష్మ,వైష?వి, నక్షత్ర,రచన విద్యార్థులు కుమిటి విభాగంలో 10 బంగారు పతకాలు సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. బాలికలు తైక్వాండో నేర్చుకోవడంతో మానసిక ద ృఢత్వంతో పాటు తెగింపు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులను



శాలువాతోని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ ఏం.శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఏ. కనకయ్య, శ్రీనివాస్ విద్యార్థులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

**-కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**ముస్తాబాద్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనను అభివృద్ధి దిశగా పటిష్టంగా నడిపిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులను చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు.వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలతో పాటు, మైల సంఘాల పరిధిలో 18 సంవత్సరాలు నిండి ఉన్న మహిళలకు బతుకమ్మ



చీరల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి వేగవంతం కావాలంటే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని మహేందర్ రెడ్డి అభ్యర్థించారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా ఏకతాటిపై నిలిచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.అదే సమయంలో, బీఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం, కమిషన్ల కోసం తప్ప ప్రజల కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. ముస్తాబాద్ మండలంలోని సర్పంచ్ స్థానాలన్నింటిలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు అధిక మెజార్టీతో గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గూడెం గ్రామంలో అక్రమ మద్యం పట్టుబాటు

**ముస్తాబాద్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి):**
ముస్తాబాద్: గూడెం గ్రామంలో సోమవారం రోజున పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన పిట్ల దేవేందర్ (30) తండ్రి లక్ష్మయ్య, ముదిరాజ్, గూడెంను ఎస్ఐ సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి



తీసుకున్నారు.మొత్తం 9.745 లీటర్ల మద్యం స్వాధీనం కాగా, దాని మొత్తం విలువ రూ. 8,048 గా గుర్తించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.


# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ను సత్కరించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, డిసెంబర్ 8(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలంలోని పెద్దకుర్మపల్లె గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మావురం సుగుణదామోదర్ రెడ్డిని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం కలవగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజల ఎళ్లీణం తీర్చుకునేలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గొల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికలు నేడు అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

**జమ్మికుంట, డిసెంబర్08 ( ప్రజాజ్యోతి ):** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీచేసే అభ్యర్థులకు రేపు సాయంత్రం 4తరువాత గుర్తులు కేటాయించనున్నట్లు ఎంపీడీఓ రాజేశ్వరరావు తెలిపారు.ఎన్నికల అధికారులు తెలుగు పేర్ల ఆల్ఫాబెటికల్ ఆర్డర్ ప్రకారం గుర్తులు కేటాయించనున్నారు.. దీంతో తమకు నచ్చే గుర్తులు రావాలని బుజ్జగింపు కార్యక్రమంలో అభ్యర్థులు నిమగ్నం అయ్యారు.




# వల్లభాపూర్‌లో బిఆర్ఎస్‌కు పెద్ద షాక్

**-కీలక నేతల భారీగా కాంగ్రెస్‌లో చేరికలు**

**వీణవంక, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):**
హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం వల్లభాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర ఎదురు దెబ్బ తగిలింది. గ్రామంలోని ప్రముఖ నాయకులు భారీగా శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ పల్లె రాజమల్లు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మారముల్ల రాజేందర్, మోటపోతుల చంద్రమౌళి, జీడి లక్ష్మయ్య, జీడి సమ్మయ్య, జీడి రాజు, జీడి కుమార్, వంతడుపుల రాజయ్య, మారముల్ల సాగర్ తదితరులు బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ చేరికలు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు సమక్షంలో జరిగాయి.ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూగ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీకే అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని, కాంగ్రెస్ నాయకత్వంపై విశ్వాసం మరింతగా పెరుగుతోందని పేర్కొన్నారు.చేరికలతో మండలంలో కాంగ్రెస్ పార్టీ శక్తి మరింతగా పెరిగిందని పార్టీ నేతలు ఆనందం వెలిబుచ్చారు.



# బీజేపీ జిల్లా అధ్యక్షులు

## రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో

## బీజేపీ పార్టీ లో చేరిన బంటు నవీన్

వేములవాడ డిసెంబర్ 7:(ప్రజాజ్యోతి)వేములవాడ నియోజకవర్గం కొనరావుపేట మండలం పల్లె నిజామాబాద్ గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బంటు నవీన్,చాంద్ పాషా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సమక్షంలో పార్టీలో చేరారు పల్లె నిజామాబాద్ కేంద్రం ఇంచార్జి దుర్గం తిరుపతి మరియుబూత్అధ్యక్షులు ముష?ం శ్రీనివాస్ మరియు తాళ్లపల్లి సుమన్ ఉన్నారు.





# పంచాయతీ ఎన్నికల అవగాహన కార్యక్రమం

కొనరావుపేట: డిసెంబర్.08(ప్రజా జ్యోతి):

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సుద్దాల గ్రామంలో ఎన్నికల అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలు అనుసరించాల్సిన ప్రవర్తనా నియమావళి, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ పాత్రను వివరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలన్నారు. ఎలాంటి గొడవలు లేదా పార్టీ తగాదాల్లో పాల్గొని ఇబ్బందులు పడవద్దని హెచ్చరించారు. శాంతి భద్రతలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిజాయతిగా సేవ చేసేవారికే ఓటువేసి ఎన్నుకోండి

## -జాతీయ మానవహక్కుల కమిటీ నేతల పిలుపు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్08:

తెలంగాణాలో జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో సేవాగుణం గల నిజాయతిపరులనే ప్రజలు ఎన్నుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎజ్జ రాజయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 11,14,17 తేదీలలో జరగబోయే పంచాయతి ఎన్నికల్లో మద్యం, మాంసం, డబ్బులు ఆశజూపి, మాట వినని ఓటర్లను బెదిరింపులకు గురిచేసే వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా ఆలోచన విధానం గలవారికి ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలని సూచించారు. ఎలక్షన్ల విధానాన్ని నాశనం చేసిన రాజకీయ పార్టీల ధిమ్మతిరిగే ఫలితాలను ఇచ్చేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సేవాతత్పరత గల వారికి ఎన్హెచ్ఆర్సీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి అడప బాపురెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇంజం సాంబశివరావు, జిల్లా సలహాదారు రాజేషం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీదేవి, రామగుండం పట్టణ అధ్యక్షులు నూనేటి రామక్రిష?, జూలపల్లి మండల అధ్యక్షులు చిలుక రాజేషం, జిల్లా ఉపాధ్యక్షులు గొడిశేల సంబయ్య, సోషల్ మీడియా ఇంచార్జి అరుకాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ పదవి ఖరీదు 25.25 లక్షలు

## - బహిరంగ వేలంలో పదవుల అమ్మకాలు - ఎన్నికల నియమావళి పై నోటు వేటు

## - ప్రజాస్వామ్యానికి ప్రతిబంధకంగా ఓటర్లు - హుజురాబాద్ పై ఉప ఎన్నిక మార్క్



హుజురాబాద్, డిసెంబర్ 08, ప్రజా జ్యోతి : ప్రజాస్వామ్యానికి ప్రతికగా నిలిచే ఓటు హక్కు విధానం నేడు కరెన్సీ కోరల్లో బందీగా మారింది. ఎవరు ఎక్కువ మొత్తంలో చెల్లిస్తే వారిని విజయం వరిస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఓటు హక్కు విధానాన్ని ఏర్పాటు చేశారు కానీ దీనిని నోటు హక్కు విధానంగా మార్చేస్తున్నారు మన ఓటర్లు. ఓట్లను నోట్లకు అమ్ముకోకుండా ప్రజాసేవ చేసే నిజమైన నాయకుని ఎన్నుకునే ఉద్దేశంతో ఓటు హక్కు విధానాన్ని భారత రాజ్యాంగం కల్పించింది. ఇందుకు విరుద్ధంగా ప్రస్తుత సమాజం ఉండడం బాధాకరం. బహిరంగ వేళాలు, బాండ్ పేపర్లు ఎన్నికలను శాసిస్తున్నాయి. నోట్లకు ఓట్లు అమ్ముకునే ఈ కాలంలో నిజాయితీగల నాయకునికి ఆదరించే పరిస్థితి లేదు. “ మా ఇంటికొస్తే నువ్వేమి తెస్తావ్... మీ ఇంటికొస్తే ఏమిస్తావ్ “ అన్న చందంగా మారిపోయింది ప్రస్తుత కాలం. ఓటు హక్కు వజ్రాయుధం అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవుల అమ్మకాలను నిరోధించలేకపోవడం విశేషం. గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగంగా వేలంపాట వేసి పదవులను అమ్ముతున్న ఎన్నికల కమిషన్ నిద్రమత్తు వినడం లేదు. బహిరంగ వేలం తో పాటు సోషల్ మీడియా వేదికగా నన్ను గెలిపిస్తే ఇది ఉచితంగా ఇస్తా... అది ఉచితంగా ఇస్తా... అంటూ బహిరంగంగా హామీలు ఇస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ కనుసన్నల్లోనే ఈ అమ్మకాలు చేపడుతున్నారని అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**- సర్పంచి పదవి ఖరీదు 25.25 లక్షలు** :హుజురాబాద్ మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామంలో సర్పంచి పదవి కోసం బహిరంగ వేలం వేయగా 25. 25 లక్షలకు ఆ పదవి అమ్ముడు పోయినట్లు తెలిసింది. ఈ వేళాన్ని నిరాకరించిన కొంతమంది వ్యక్తులు పోటీకి సిద్ధపడడంతో తాత్కాలికంగా నిలిచిపోయింది. మొదటి వ్యక్తి 25 లక్షల 25వేల రూపాయలు దేవాలయానికి విరాళంగా ఇవ్వగా రెండో వ్యక్తి 25 లక్షల 50 వేల రూపాయలను ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ విషయం అంతా గ్రామపంచాయతీ ఆవరణలో జరుగుతున్న అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరం. నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ శివారులోని శివాలయం నిర్మాణం కోసం 25 లక్షల 25 వేల రూపాయలను విరాళంగా అందజేస్తా అని బహిరంగ వేలం ఓ నాయకుడు ప్రకటించగా నామినేషన్ అనంతరం మరో నాయకుడు 25 లక్షల 50 వేల రూపాయలను విరాళంగా ఇస్తాను నన్ను గెలిపించాలని ఎన్నికల బరిలో నిలిచారు. ఇదంతా బహిరంగంగా నడుస్తున్న ఎన్నికల కమిషన్ మాత్రం పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా ఇదే మండలంలోని కందుగుల గ్రామంలో నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే టెంట్ హౌస్ సామాను ఉచితంగా ఇస్తా... అని మరొకరు ప్రకటిస్తున్నారు. పేరుకు మాత్రమే ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుందని అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**- హుజురాబాద్ పై “ఉప ఎన్నిక” మార్క్** :దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నిక హుజురాబాద్ ఉప ఎన్నికలు. హుజురాబాద్ ప్రాంతంలో జరిగే ప్రతి ఎన్నికలపై ఈ ఉప ఎన్నిక మార్క్ కనిపిస్తూనే ఉంది. కేవలం వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల కోసమే ఒక వ్యక్తి ఒక లక్ష యాభై వేల రూపాయలను విరాళంగా ఇచ్చాడు అంటే హుజురాబాద్ ఎన్నికలు ఎంత ఖరీదైనవో ఆలోచించవచ్చు. నాయకులు, కార్యకర్తలతో పాటు ఓటర్లు సైతం నోటుకు ఓటేస్తాం అని పరిస్థితికి దిగజారడం పట్ల ప్రజాస్వామ్యానికివిఘాతంగా పనిచేస్తుందని ప్రజాస్వామవాదులు పేర్కొంటున్నారు. గతంలో హుజురాబాద్ ఉప ఎన్నిక దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా రికార్డ్ స ృష్టించింది. ఉప ఎన్నిక కోసం సుమారు 1000 కోట్ల పైచిలుకు డబ్బులను వెర్చించారు. ప్రస్తుతం హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగిన ఆ ప్రాతిపదికనే ప్రజలు చూస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

## -.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## -రెండ విడత పోలింగ్ జరిగే మండలాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్-08:- పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెండవ విడత పోలింగ్ జరిగే ,జూలపల్లి, ధర్మారం, అంతర్గాం, పాలకుర్తి మండలాల లోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాలకుర్తి మండలం లో ఏర్పాటుచేసిన రిక్రియేషన్ క్లబ్ సందర్శించారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి డిసెంబర్ 9న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రజలు తీసుకుని రావాలని, రెండ విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 9న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో లు, ఎం.పి. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్

## బాధ్యతగా, భయంలేకుండా ఓటు వేయండి డీసీపీ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , డిసెంబర్ 8:** గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా సాగేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ అధికారులు విస్త ృత సమీక్ష చేపట్టారు. ఈ క్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ తో కలిసి దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసిపేట్, దండేపల్లి గ్రామాల్లో ఉన్న సున్నిత%--%సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ భాస్కర్ ప్రజలతో మాట్లాడుతూ,"ప్రజాస్వామ్యం అభివ ృద్ధి చెందేది ఓటు హక్కుతోనే. ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా మీకు నచ్చిన అభ్యర్థికి స్వేఛగా ఓటు వేయండి" అని సూచించారు.ఎన్నికల ప్రచారం విషయంలో గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ పూర్తి స్వేఛ ఉంటుందని స్పష్టం చేశారు.శాంతి--భద్రతల నిర్వహణపై పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన డీసీపీ,"సున్నిత ప్రాంతాల్లో అదనపు బందోబస్తు, సరైన బారికేడింగ్, క్రమశిక్షణ, పారదర్శక వ్యవస్థ పాటించడం తప్పనిసరి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ తైహిసినోనుద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత జిపి ఎన్నికల దిశగా సమస్యాత్మక కేంద్రాల్లో పోలీసుల అవగాహన

## -స్వేఛగా ఓటు వినియోగించుకోవాలి-డీసీపీ బి. రామ్ రెడ్డి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 8:** గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షికంగా సాగేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పోలీసులు విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి, ఏసీపీ పెద్దపల్లి జి. క ృష?, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి లతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 9 సున్నిత పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అమలు చేస్తున్న ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్, నియమ నిబంధనలను పరిశీలించిన డీసీపీ రామ్ రెడ్డి, అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడుతూ,"ఎలాంటి ఒత్తిడి లేకుండా, స్వేఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యంలో మీ ఓటు విలువైనది. ఎట్టి ప్రలోభాలకూ లోనుకాకండి" అని విజ్ఞప్తి చేశారు.అలాగే సమస్యాత్మక కేంద్రాల్లో భద్రతా బందోబస్తు పెంపొందించడం, క్రమశిక్షణ పాటించడం, శాంతి%--%భద్రతల నిర్వహణలో నిర్లక్ష్యం చేయరాదని పోలీసు సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు."స్వేఛగా ప్రచారం చేయడం, స్వేఛగా ఓటు వేయడం ప్రజాస్వామ్య హక్కు" అని డీసీపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ పెద్దపల్లి జి. క ృష?, సీఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతి ప్రాణాలు కాపాడిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

## డాక్టర్ స్రవంతి-భవాని సేవలకు సూపరింటెండెంట్ శ్రీధర్ ప్రత్యేక అభినందనలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 8:** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన 28 సంవత్సరాల యువతి శనివారం సాయంత్రం తీవ్రమైన కడుపు నొప్పి, రక్తస్రావంతో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. రెండు రోజులపాటు అత్యవసర చికిత్స అందించిన వైద్యులు సోమవారం స్కానింగ్ చేయగా అండాశ యం మెలికపడిన విషయం వెల్లడైంది. తక్షణమే శస్త్రచికిత్సకు నిర?యించిన వైద్యుల బ ృందండాక్టర్ స్రవంతి, డాక్టర్ భవానిసమయసూర్తితో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి, యువతి ప్రాణాపాయస్థితి నుంచి బయటపడేలా చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఇద్దరు మహిళా వైద్యులను ప్రత్యేకంగా అభినం దిస్తూ,"పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు నిపుణుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయి. ప్రజలందరూ ఈ సేవలను ధైర్యంగా వినియోగించుకోవాలని తెలిపారు.



# వేములవాడ రాజన్న ఆలయ గోశాలకు గడ్డి వితరణ



**కోనరావుపేట: డిసెంబర్.08(ప్రజా జ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము గోశాలకు 50 గడ్డి కట్టలు వితరణ చేశారు.కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన యాదరవేణి మహేష్ గోశాలలో ఉన్న గోవులకు ఆహారంగా ఉపయోగపడే గడ్డిని సోమవారం రోజున అందజేశారు. ఆలయ అధికారుల సమక్షంలో ఈ విరాళాన్ని అందజేసిన దాతలు, గో సేవను అత్యున్నత పుణ్యకార్యంగా భావిస్తున్నట్లు తెలిపారు.గోశాల అవసరాలను గుర్తించి ముందుకు వచ్చి సహకరిస్తున్నందుకు ఆలయ అధికారులు, సిబ్బంది దాతలకు క ృతజ్ఞతలు తెలిపారు. గో సేవలో భక్తులు చూపుతున్న సేవాభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసాకిట్ల అందజేత




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి ):** స్థానిక బోయవాడ శ్రీ చైతన్య పాఠశాల లో నాసా ప్రాజెక్టులలో పాల్గొన్న విద్యార్థులందరికీ ముఖ్యఅతిథి ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి గారి చేతుల మీదుగా నాసా కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి, పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండేలా ప్రోత్సహించిన శ్రీ చైతన్య యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ యొక్క కరీంనగర్ జోన్ లోనే 200 మంది పిల్లలు నాసా ప్రాజెక్టులలో పాల్గొంటున్నారని మరియు అన్ని జోన్లలో కూడా చాలా ఉత్సాహంగా నాసాలో పాల్గొంటున్నారని, ఇలాంటి విద్యార్థులకు శ్రీ చైతన్య యాజమాన్యం ఎప్పటికీ తోడు ఉంటుందని తెలిపారు. మరియు పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజా మాట్లడతూ శాస్త్రీయపరంగా పిల్లలు వారి యొక్క మేధాశక్తిని ఉపయోగిస్తూ మరెన్నో ప్రాజెక్టులు చేస్తూ అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎం రాజు, డీన్ విజయక ృష?, నాసా ఇంచార్జ్ చంద్రకళ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ముగ్గురు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):** ఈనెల 6, 7 రెండు రోజులపాటు సంగారెడ్డి జిల్లాలో అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ముగ్గురు రాష్ట్రస్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలు సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహించడం జరిగింది.ఇట్టి అస్మిత ఉమెన్స్ కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి మాస్టర్ వోద్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. ఇద్దరు విద్యార్థినిలు జూనియర్ హార్డ్ స్టైల్ వెపన్ ఈవెంట్ విభాగంలో గంగనావేణి ప్రవళిక పాల్గొని ప్రథమ బంగారు పతకం, సబ్ జూనియర్ హార్డ్ స్టైల్ వెపన్ ఈవెంట్ విభాగంలో గజ్జల శ్వేదిక వెండి పతకాలు సాధించి వెస్ట్ జోన్ కి సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈనెల 25 నుండి 28 తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే వెస్ట్ జోన్ లో పాల్గొనడం జరుగుతుంది. ఇట్టి వెస్ట్ జోన్ లో 8 రాష్ట్రాలు పాల్గొంటాయి. ఇందులో సెలెక్ట్ అయిన వారు జాతీయస్థాయి ఉమెన్స్ కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. పతకాలు పొంది వెస్ట్ జోన్ కి సెలక్ట్ అయిన విద్యార్థినిలను వారికీ ట్రేనింగ్ ఇచ్చిన కోచ్ యెనగందుల శ్రీనివాస్ ను తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు జనరల్ సెక్రెటరీ మహిపాల్, ట్రెజరర్ పన్నీర్ శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ వోద్నాల శ్రీనివాస్ లు అభినందించారు.



# అశ్విని ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి మాతృవియోగం పలువురు సంతాపం



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 8( ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి సత్యనారాయణ స్వామి అశ్విని నర్సింగ్ హెూమ్ అధినేత మాత ృ మూర్తి బుచ్చమ్మ ఉదయం మ ృతి చెందగా ఆమె భౌతిక గాయాన్ని పలువురు నేస్క్రబ్ చైర్మన్ రవీందర్రావు, బిఆర్ఎస్ తోట ఆగయ్య, సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ,సింగిల్ విండో అధ్యక్షులు జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు క ృషా?రెడ్డి, ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మట నరసయ్య, చీటి లక్ష్మణరావు, అందే సుభాష్, పలువురు డాక్టర్లు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ముస్త్యాల గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం

**నడిపెల్లి రాజేశ్వరరావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) డిసెంబర్ 8:**
ముస్త్యాల గ్రామంలో చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాల జాబితాతో పాటు గ్రామ అభ్యున్నతిని అగ్రస్థానానికి తీసుకెళ్లాలనే సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా నడ్డిపెల్లి రాజేశ్వరరావు ముందుకు వస్తున్నట్లు తెలియజేశారు. ప్రజా సేవ పట్ల తనకున్న తపనతో, గ్రామంలోని ప్రతి కుటుంబం అభివ ృద్ధి సువాసన అందుకోవాలన్న లక్ష్యంతో ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నేను గెలిచిన తర్వాత చేయవలసిన ముందు పనులు ఊరు పోచమ్మని కొలిపించడం, గోదావరి నది ఒడ్డుకు పుష్కర ఘాటు నిర్మించడం, స్మశాన వాటిక సిసి రోడ్ వేపించడం, గ్రామంలో వీధి దీపాలతో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం ఇంకెన్నో అభివ ృద్ధి పనులు చేయడం కోసమే నేను ముందుకు వస్తున్నాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్ల దృష్టిలో ఉంచుకొని వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు జాగ్రత్తలు వహించాలి

**ముత్తారం ఎస్సై రవికుమార్**

**ముత్తారం డిసెంబర్ ,08 (ప్రజా జ్యోతి):**మండలంలో స్థానిక ఎలక్షన్ల ద ృష్టిలో ఉంచి ముత్తారం పోలీస్ ఎస్ఐ రవికుమార్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లకు కట్టుదిట్టమైన హెచ్చరికలు జారీ చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లకి గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ద ృశ్య అడ్మిన్లు తమ వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ యాక్సెస్ కేవలం అడ్మిన్లకి మాత్రమే ఉండేలా చూసుకోగలరు, ఏమైనా అసాంఘిక మెసేజ్లు, ఇతరులను రెచ్చగొట్టే మెసేజ్లు, గ్రూప్ లో సర్కులేట్ అయినచో గ్రూపు అడ్మిన్లు బాధ్యత వహిస్తారని లేనియెడల గ్రూప్ అడ్మిన్లు పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.




# ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లదే బాధ్యత**

**-డిసెంబర్ 9న రెండో విడత, డిసెంబర్ 12న మూడో విడత పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్**

**-పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజాజ్యోతి) డిసెంబర్-08:**
ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక ృత జిల్లా కలెక్టరేట్ నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్గించాలని, ఆ సమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు. ప్రతి మండల ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్దంగా ఉండాలని, ఫారం 14, ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ, నిబంధనల పై రిటర్నింగ్ అధికారులకు సంపూర? అవగాహన ఉండాలని లేని పక్షంలో సిబ్బంది నుంచి సరైన పద్ధతిలో పని తీసుకోవడం సాధ్యం కాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బ ృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అవుతుందని, కౌంటింగ్ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశం గుర్తుంచుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎంపిక పూర్తయి, ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు రిటర్న్ అధికారుల, ఎన్నికల సిబ్బంది పూర్తి బాధ్యతగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోండి

**ఫ్లాగ్ మార్చ్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ గౌడ్**

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలం లో బండ లింగంపల్లి ,వెంకటాపూర్ గ్రామాల్లో సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐలు అనిల్ కుమార్ ,రాహుల్ రెడ్డి ,ఆర్ఎస్ఐ కిరణ్లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు .ఈ సందరరేగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నాం ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు మధ్యము నగదు ఇతర వస్తు వులు ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే తమ ద ృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారము వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఈ సందరరేగా తెలిపారు .శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా వారిపై కఠిన తీసుకుంటామని .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆర్మీ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి పాటించకపోతే చర్యలు తప్పవు: తహశీల్దార్ అంబటి రజిత

**గంగాధర డిసెంబర్ 08:(ప్రజా జ్యోతి):**
మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ద ృష్ట్యా గంగాధర మండలంలోని 33 గ్రామాలలో సర్పంచ్ మరియు వార్డు మెంబర్ ఎన్నికలు డిసెంబర్ 11 న జరగనున్నాయి. ఈ సందరరేగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు తహశీల్దార్ అంబటి రజిత సోమవారం పలు సూచనలు చేశారు. 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని అనుసరించి పోలింగ్ కు 48 గంటల ముందు అభ్యర్థులు ప్రచార కార్యక్రమం ముగించాలని సూచించారు. డిసెంబర్ 09 న సాయంత్రం 5 తరువాత ప్రచార కార్యక్రమం నిర్వహించరాదన్నారు. గడువు ముగిసినా తరువాత ప్రచారం చేస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# పోటీలో ఉన్న అభ్యర్థులకు ఏసీపీ మడత రమేశ్, అవగాహన సమావేశం

**శాంతియుత వాతావరణం లో ఎలక్షన్లు నిర్వహించుకోవాలి**



**ముత్తారం డిసెంబర్, 08 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ముత్తారం పోలీస్ ఎస్ఐ మరియు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు శాంతియుత, వాతావరణంలో నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ, సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు సమావేశంలో ఏసీపీ రమేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పండుగను కలుషితం చేసే ఎలాంటి చర్యలు సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే లక్ష్యంతో డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, వర్గీయత రెచ్చగొట్టే వ్యాఖ్యలు వంటి వాటిని పూర్తిగా నిషేధించినట్లు గుర్తు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచట్టపరమైనచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు.ఎన్నికల సమయంలోశాంతి భద్రతల పరంగా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా ఇంటెలిజెన్స్ టీమ్‌లు, మొబైల్ పార్టీలను సిద్ధంగా ఉంచినట్టు సమాచారం ఇచ్చారు. ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఆయన కోరారు. అనంతరం మండలంలోని మారుమూల ప్రాంతమైన శాత్రాజు పల్లి గ్రామానికి రహదారి సౌకర్యం లేని క్రమంలో ట్రాక్టర్ ద్వారా ఆ గ్రామానికి చేరుకొని ప్రజలతో స్థానిక సర్పంచి ఎలక్షన్ల పై ప్రజలకు అవగాహనపరిచి బూతు లెవెల్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు ఏ ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ భార్గవ్, కానిస్టేబుల్ అశోక్, సుమంత్ రెడ్డి, రాజ్ కుమార్ హెూంగార్డు రాజు, గోపాల్ పాల్గొన్నారు.




# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**- మూడు గ్రామాల్లో పోలీసుల కవాతు**

**- శాంతి భద్రతల పరిరక్షణకే పోలీస్ కవాతన్న సిఐ గడ్డం సదన్ కుమార్**

**చిగురుమామిడి డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణకే పోలీసుల ఆధ్వర్యంలో గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నామని తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు చిన్నముల్కనూర్,రేకొండ గ్రామాల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బాలగాలతో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను సమరస్యంగా,స్నేహపూరిత వాతావరణంలో,గుంపులు గుంపులుగా రోడ్లపై ఉండకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కేసుల పాలు అవుతారని చెప్పారు.ఎన్నికలు ఒకరోజు జరిగేవి మాత్రమేనని,కేసులు అయితే కోర్టు చుట్టు ఏళ్ల తరబడి తిరగాల్సినపరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు.గ్రామాల్లో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ చెప్పారు.ప్రజలుఓటు హక్కును స్వఛేదంగా వినియోగించుకున్న ఎలా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో చిగురు మామిడి ఎస్సై రేణికుంట సాయిక ృష? పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లారీలతో రెడ్డిపల్లిలో అల్లాడుతున్న ప్రజలు

**-లారీలను అడ్డుకట్టి నిరసన**

**-అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి రెడ్డిపల్లి గ్రామస్తులు**



**వీణవంక, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇసుక లారీల సంచారం రోజురోజుకు పెరిగిపోతుండటంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వందలాదిగా వెళ్లే లారీల కారణంగా దుమ్ము దూళి, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు పక్క ఇళ్లలో దుమ్ము చేరి వస్తువులు పాడైపోతున్నాయని, పిల్లలు, వ ృద్ధులు రోడ్డుమీద నడవడమే ప్రమాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక లారీలను దారి మళ్లించాలని, కనీసం రోడ్డు మీద దుమ్ము లేవకుండా ట్యాంకర్లతో నీళ్లు చల్లాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ రోడ్డుపై లారీలను అడ్డుకుంటూ నిరసన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆదేశాల మేరకు, ఏఎస్ఐ వెంకటరెడ్డి గ్రామానికి చేరుకుని నిరసనకారులతో మాట్లాడి త్వరాగ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. గ్రామ ప్రజలకు శాంతి చేకూరేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం

**తిమ్మాపూర్ డిసెంబర్ 8( ప్రజాజ్యోతి ):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, రామక ృష? కాలనీ, ఇందిరానగర్, కొత్తపల్లి, జూగుండ్ల తదితర గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం విస్త ృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివ ృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గత బీఆర్ఎస్ పాలకులు చేయలేని పని చేసి చూపించగలిగిందన్నారు. గ్రామాలసర్వతోముఖాభివ ృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికార పక్షానికి చెందిన వారిని సర్పంచులుగా గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివ ృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలకు మోసపోకుండా అధికార పార్టీకి చెందిన వారినే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి గంకిడి లక్ష్మారెడ్డి ,రామక ృష? కాలనీ అభ్యర్థి దావు సుజాత సంపత్ రెడ్డి, ఇందిరానగర్ సర్పంచ్ అభ్యర్థి సుంకే నరేందర్, కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి గోదరి లక్ష్మీ రాజమల్లు, నేదునూరు అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి %--% రాజు, లక్ష్మీదేవిపల్లి అభ్యర్థి నీలం చంద్రారెడ్డి, రామా హనుమాన్ నగర్ అభ్యర్థి వడ్లకొండ లత తిరుపతి, జూగుంట్ల అభ్యర్థి పురం నర్సమ్మ, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):**?కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా సోమవారం మ ృతి చెందారు.హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఈరోజు ఉదయం కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు.డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు ధ ృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా తన సేవలు అందిస్తున్నారు. మ ృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.?ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మ ృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మ ృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



# నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే అవినీతి లేని పాలన అందిస్త

**సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ ప్రచారం**

**కార్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో సర్పంచిగా బరిలో ఉన్న అభ్యర్థి ప్రవీణ్ నన్ను సర్పంచ్ గా గెలిపిస్తేఅవినీతి లేని పాలనను అందిస్తూ ప్రజా సేవ చేస్తూ గ్రామ అభివ ృద్ధికి పాటుపడతానని ప్రవీణ్ అన్నారు ఆయన సోమవారం రోజున. ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రచారానికి యువత నుండి భారీ స్పందన లభించింది. నన్ను సర్పంచ్ గా. గెలిపించాలని ఆయన వేడుకున్నారు.



# నేడే విజయ్ దివాస్

వేములవాడ డిసెంబర్ 8: ప్రజాజ్యోతి డిసెంబర్ 9న ఘనంగా 'విజయ్ దివాస్ జరుపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బారాస పార్టి నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో కార్యక్రమాలు కేసీఆర్ %చీశిజ%29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియనుఆనాటి కేంద్రం ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. నవంబర్ 29న 'దీక్షా దివస్'ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా. విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ, కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్నిగుర్తుచేసేస్తూ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించివేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో ఉదయం 10:00గం,,లకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం రాజన్న గుడి వద్ద ఉదయం 10:30గం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పిద్దాంవేములవాడ పట్టణం లోని అభిమానులు వివిధహోదాలో ఉన్ననాయకులు కార్యకర్తలు ఇట్టి కార్యక్రమం లో పాలుగొని విజయవంతం చేయాలి అని నియోజకవర్గం ఇంచార్జి చలిమెడా లక్ష్మి నర్సింమరావు కోరారు

# సర్పంచ్ గా బొమ్మ శ్రీనివాసును భారీ మెజార్టీతో గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్యే. దాసరి మనోహర్ రెడ్డి. ప్రచారం**

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామ సర్పంచి గా బరిలో నిలిచిన విఆర్ఎస్ పార్టీ మద్దతు అభ్యర్థి అయినటువంటి బొమ్మ శ్రీనివాస్ కు అత్యధిక ఓట్లు వేసి భా రి. మెజార్టీతో గెలిపించాలని మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను సోమవారం రోజున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు సర్పంచిగా గెలిపిస్తే అభివ ృద్ధి ధ్యేయంగా పాటుపడనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్. జెడ్పిటిసి తిరుపతిరెడ్డి. ఎంపీటీసీ .బోలమల్ల కౌసల్య శంకరయ్య. తాజా.మాజీ సర్పంచ్ .గోనె శ్యామ్. టిఆర్ఎస్. నాయకులు. గ్రామస్తులు .అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**అదనపు కలెక్టర్ గడ్డం నాగేష్.**

**కోనరావుపేట: డిసెంబర్.08(ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా తహసీల్ కార్యాలయానికి చేరుకొని భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు.

**కొనుగోలు కేంద్రాల్లో..** కోనరావుపేట మండలం మల్కపేట, కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అమర్యాదకరం

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధనకు ప్రాణం పెట్టిన కే.సీ.ఆర్. రాష్ట్ర ఐటీ అభివ ృద్ధికి క ృషి చేసిన మాజీ మంత్రి కేటీఆర్ పై నోటికి వచ్చినట్లు మాట్లాడటం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తగవని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకే.సీ.ఆర్ పది ఏళ్లపాటు తెలంగాణను అభివ ృద్ధి పథంలో నడిపించారని, అలాంటి మహానాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని రవి గౌడ్ ఫైరయ్యారు. ఐటీ రంగాన్ని దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలబెట్టిన కేటీఆర్పై చేసిన నీచమైన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన సున్నితమైన అంశాలపై కూడా బాధ్యత లేకుండా మాట్లాడటంప్రజాస్వామ్యవిలువలకువిరుద్ధమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రివ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. ఇటువంటి ప్రవర్తన పునరావ ృతమైతే ప్రజలు మౌనంగా ఉండరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద్యావనాపెల్లి సందీప్, సామల ఆదిత్య రామ్, జశ్వంత్, దేవులపల్లి వరుణ్, బాసాని అనీష్, రాము, భాను కిరణ్ పాల్గొన్నారు.




# తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కూతుర్లు

**జమ్మికుంట, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట పట్టణానికి చెందిన కల్లూరి నర్సయ్య (75) సోమవారం అనారోగ్యంతో మ ృతి చెందారు. నరసయ్యకు ఐదుగురు కూతుళ్లు ఒక కుమారుడు ఉండగా గత కరోనా సమయంలో కుమారుడు మ ృతి చెందారు. అప్పటినుండి కూతుళ్లే నరసయ్యను ఆయన సతీమణి రాజ సులోచన బాగోగులను చూసుకుంటూ ఉండగా గత రెండు రోజుల క్రితం నరసయ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా వరంగల్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో సోమవారం నరసయ్య మ ృతి చెందారు. నరసయ్య మ ృతితో కూతుళ్ల రోదనలు పలువురిని కంట తడి పెట్టించాయి. చివరకు కూతుళ్లే దగ్గర ఉండి తండ్రి అంత్యక్రియలు నిర్వహించారు. నరసయ్య చిన్న కూతురు చితికి నిప్పు పెట్టి కన్నతండ్రి రుణాన్ని తీర్చుకున్నారు. కన్నకొడుకులు కూడా కాదనుకుంటున్న ఈ రోజుల్లో కూతుర్లు అల్లుళ్లు కలిసి నరసయ్య అంత్యక్రియలను నిర్వహించడంతో పలువురు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.



# ప్రభుత్వ వైద్య సేవలు విస్తృతంగా అందించాలి

**ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి**

**ఎన్.సి.డి స్క్రీనింగ్ పరీక్షలను పూర్తి చేసి అవసరమైన చికిత్స అందించాలి**

**సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలుప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ -08 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ వైద్య సేవలపై విస్త ృతంగా అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై జిల్లా సమీక ృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో పోషక లోపాలను, అనేమియా నివారణ తొలగించే దిశగా ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ, ప్రసవాలు అధికంగా జరిగే విధంగా వైద్య సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు. ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని, 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చని, టీబీ విస్మరిస్తే మరొకరికి సోకే ప్రమాదం ఉందని , టీబీ లక్షణాలు గల వారిని గుర్తించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సంయుక్తంగా ప్రత్యేక కార్యాచరణ పని చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీ జీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఇంచార్జి డీసీ హెచ్ ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా

**- బొమ్మనపల్లిలో ఊపందుకున్న కొంకట మౌనిక ప్రచారం**

**- ప్రచారంలో దూసుకుపోతున్న కత్తెర గుర్తు**

**చిగురుమామిడి డిసెంబర్08 (ప్రజా జ్యోతి) :** ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని,కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరుతూ బొమ్మనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొంకట మౌనిక సోమవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా కుంకట మౌనిక మాట్లాడుతూ బొమ్మనపల్లి గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సమస్యను పరిష్కరిస్తానని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పారు. గ్రామంలో ఏ వార్డుకు వెళ్లిన కొంకట మౌనికకు ఆ వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.బొమ్మనపల్లి గ్రామ అభివృద్ధి మౌనికతోనే సాధ్యం అంటూ వారితో కలిసి నడుస్తున్నారు.ప్రజలకు ఇచ్చినహామీల అమలు మౌనికతోనే సాధ్యమన్నారు. బొమ్మనపల్లి గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న మౌనికను తప్పకుండా గెలిపిస్తామని ప్రజలు సంతోషం



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కానుగంటి భూమ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మిట్టపల్లి మల్లేశం,కత్తుల రమేష్ యాదవ్, వెంకటస్వామి,దేశిని రాజయ్య,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**- బొమ్మనపల్లి గ్రామంలో గడపగడపకు సొల్లు రజిత శ్రీనివాస్ ప్రచారం**

**చిగురుమామిడి డిసెంబర్08 (ప్రజా జ్యోతి):** నిరంతరం ప్రజల్లో ఉండే తమను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే బొమ్మనపల్లి గ్రామాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సొల్లు రజిత శ్రీనివాస్ తెలిపారు.సోమవారం బొమ్మనపల్లి గ్రామంలో గడపగడపకు సర్పంచ్ అభ్యర్థి రజిత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.వార్డు సభ్యులందరినీ గెలిపించి తనకు మద్దతుగా నిలవాలని ఓటర్లను రజిత శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల



రమణయ్య,కాంగ్రెస్ నాయకులు బడుకోలు దేవేందర్ రెడ్డి,తిరుపతి,కత్తులదేవేందర్యాదవ్,మిట్టపల్లిఆదర్శ్,అంజిరెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందరరేగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచనలు చేశారు**

**జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 08,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా




చూడడం జరుగుతోందని తెలిపారు.

## సేవకుడిలా పనిచేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి


**- దుంపేట సర్పంచ్ అభ్యర్థి కాయితీ నాగరాజు**

**కథలాపూర్, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి):** సేవకుడిలా పనిచేస్తా...ఒక్క అవకాశం ఇవ్వండి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ దుంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాయితీ నాగరాజు గ్రామంలో ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. సోమవారం ఇంటింటా ప్రచారం



నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని అంటూ గ్రామ ప్రజల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కూనారం లో సర్పంచ్ అభ్యర్థి మంథని రాజయ్య. జోరుగా ప్రచారం



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కూనారం సర్పంచిఅభ్యర్థి మంథని రాజయ్య. ప్రచార రథం తో పాటు. ఇంటింట ప్రచారాన్ని సోమవారం రోజున నిర్వహించారు ఈయన ప్రచారానికి భారీ స్పందన లభించింది. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు నన్ను సర్పంచ్గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. ఈయన వెంట. బోటుకు రవి తదితరులు ఉన్నారు.

## అక్క పెల్లి శివారులో రోడ్డు ప్రమాదం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్క పెల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనదారునికి టాటా ఏసీ ఆటో ఢీ కొట్టి వాహనదారుడు గంగిరెద్దుల ఎల్లయ్య(55) తీవ్ర గాయపడగా అతనిని చికిత్స నిమిత్తము కరీంనగర్ తరలించారు.



## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- గడ్డం అనూష ప్రతాప్ రెడ్డి**



**కథలాపూర్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామ సర్పంచుగా గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని సర్పంచ్ అభ్యర్థి గడ్డం అనూష ప్రతాప్ రెడ్డి అన్నారు.గ్రామంలో యువకులు, మహిళలతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉన్నత విద్య చదివి ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ప్రజల మద్దతుతో ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తెలిపారు. సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

**కొడిమ్యాల,డిసెంబర్ 08,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో పీవో(ప్రిసైడింగ్)అధికారులకు నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సోమవారం కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు.కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని పరిశీలించి, ఎన్నికల నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఆయన వెంట ఎంపీడీఓ స్వరూప,ఎమ్మార్వో కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరవ వార్డు సేవలో ముందుంటాం -- మండ్ల శిరీష శ్రీకాంత్



**జగిత్యాల రూరల్, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి:** రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామం పరిధిలో మన ఆరవ వార్డు ప్రజలకు మెరుగైన సేవలను అందించడం తన ధ్యేయమని మండ్ల శిరీష శ్రీకాంత్ తెలిపారు. వార్డు అభివృద్ధి తమ వ్యక్తిగత బాధ్యతగా భావిస్తూ, ప్రతి సమస్యను ప్రజల దరి చేరి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. "నా వార్డు నా కన్నా తల్లి సమానం. ఈ తల్లి ఇంటి అభివృద్ధి కోసం నేను ఎప్పటికప్పుడు అంకితభావంతో పని చేస్తాను," అని శిరీష శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలు గుర్తించి వాటి పరిష్కారమే నిజమైన ప్రజాసేవ అని అన్నారు. వార్డు పరిధిలో పరిశుభ్రత, పునాది సదుపాయాలు, వెలుగులు, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. స్థానికులకు అందుబాటులో ఉండి, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ, ఇంకా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను తీసుకువస్తామని మండ్ల శిరీష శ్రీకాంత్ హామీ ఇచ్చారు.

## కరాటే పోటీల్లో మెరుపులు మెరిపించిన మెట్ పల్లి విద్యార్థులు




**మెట్ పల్లి, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి :** పవన్ కరాటే అకాడెమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ - 2025 పోటీల్లో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్, జగిత్యాల జిల్లా నుండి మొత్తం 53 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో మెట్ పల్లి ప్రాంతానికి చెందిన 23 మంది కరాటేకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి వివిధ విభాగాల్లో మొత్తం 23 పతకాలు సాధించడం విశేషం. పతకాల వివరాలు: బంగారు పతకాలు – – 9, వెండి పతకాలు -- 5, కాంస్య పతకాలు -- 9. అదేక్రమంలో, అత్యధిక బంగారు పతకాలు సాధించినందుకు వంశినాయుడు మాస్టర్ కరాటే అసోసియేషన్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కప్‌ను గెలుచుకుంది. టోర్నమెంట్‌లో భాగంగా ప్రధాన జడ్జ్ రచ్చ శ్రీనివాస్ మాస్టర్, ఆర్గనైజర్ పవన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ పోటీల్లో మొత్తం 500 మంది కరాటే విద్యార్థులు వివిధ జిల్లాల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్ పవన్, శ్రీనివాస్, లింగయ్య, మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, వంశినాయుడు, విశ్వతేజ తదితరులు హాజరయ్యారు.

## ప్రజా సేవతో మెప్పించిన మాజీ ఉప సర్పంచ్‌కు గ్రామస్తుల మద్దతు

### సర్పంచ్ బరిలో యువ నాయకుడు గోరుమంతుల ప్రవీణ్ కుమార్



**మెట్ పల్లి, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి:** గ్రామ ప్రజల ఆశలు, అభిలాషలను నెరవేర్చే నాయకత్వం అవసరమైన ఈ సమయంలో సర్పంచ్ పదవికి యువ నాయకుడు గోరువంతుల ప్రవీణ్ కుమార్ బరిలోకి దిగడం గ్రామంలో విశేష చర్చనీయాంశంగా మారింది. గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో చూపిన సేవా భావం, పారదర్శక వ్యవస్థ, ప్రజలతో నేరుగా మమేకం ఆయనకు విశేషమైన ప్రజాభిమానాన్ని తీసుకువచ్చాయి. గ్రామ అభివృద్ధి పట్ల అనుభవం, బాధ్యత, అంకితభావంతో ముందడుగు వేస్తున్న ప్రవీణ్ కుమార్‌ను సర్పంచ్ పదవికి గెలిపించాలని గ్రామస్తులు ఏకమవుతున్నారు. పేదల సమస్యలు పరిష్కారం, కాలువలు%- -%రోడ్ల అభివృద్ధి, స్వఛ్గ్రామం కార్యక్రమాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కోసం చేసిన కృషి ఆయన నాయకత్వానికి నిదర్శనమని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. "పనిచేసే నాయకుడే అవసరం%"% ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడి చేతిలోనే గ్రామం అభివృద్ధి చెందుతుంది" అని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రవీణ్ కుమార్ సర్పంచ్ బరిలో నిలవడం గ్రామాభివృద్ధికి మరొక మంచి అవకాశంగా భావిస్తున్నారు. గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, సేవా మార్గంలో సాగాలన్న సంకల్పంతో ప్రవీణ్ కుమార్ ఎన్నికల రంగంలో అడుగుపెట్టగా, ఆయనకు గ్రామస్తుల విస్తృత మద్దతు లభిస్తోంది.

## కేరళ హై స్కూల్ విద్యార్థి అబ్దుల్ ముజిల్ కు రాష్ట్రస్థాయి కరాటే గోల్డ్ మెడల్



**కోరుట్ల, డిసెంబర్ 08 ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో స్పారింగ్ విభాగంలో కోరుట్ల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 9వ తరగతి విద్యార్థి అబ్దుల్ ముజిల్ రాష్ట్ర స్థాయిలో తొలి స్థానం సాధించి బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపల్ సెలెన్ బారీ విద్యార్థిని సన్మానించారు. ఈ సందర్భంగా బారీ మాట్లాడుతూ కరాటే అనేది ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించే ముఖ్యమైన క్రీడ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరాపూర్ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ ను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 08, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో వీరాపూర్ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ ని ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి ని వార్డ్ మెంబర్స్ లావణ్య తొట్లరెడ్డి అంజన్న యం.నరేష్ మురళి మమత అమీర్ బి ను సన్మానించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ వీరాపూర్ గ్రామానికి సంబంధించి దిండిగాల గంగు రామస్వామి వాస్తవంగా రామస్వామి గౌడ్ గతంలో సర్పంచిగా ఉన్నప్పుడే వీరాపూర్ గ్రామానికి సంబంధించి త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామానికి కావాల్సిన త్రాగునీటి సౌకర్యం కొరకు రాయికల్ రోడ్డుకు బాయి తవ్వించి నీటి సమస్యను పరిష్కరించారు. ఆనాడు గ్రామంలో రైతాంగానికి సంబంధించి విద్యుత్ లో వోల్టేజ్ ఉత్పన్నం కాకుండా 33/11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక విధంగా చెప్పాలి అంటే వీరాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం అయిన గతంలో రామస్వామి గౌడ్ సర్పంచ్ గా ఉన్న కాలంలో చేపట్టబడడం జరిగింది. మధ్యకాలంలో ఇతర ప్రతినిధులు వచ్చినప్పటికీ గ్రామంలో ఆశించినటువంటి ఏ విధమైన అభివృద్ధి చేపట్టబడలేకపోవడంతోని గ్రామస్తులు అందరూ కూడా మళ్లీ తిరిగి రామస్వామి గౌడ్ సర్పంచ్ అవుతూనే బాగుంటుంది అని గ్రామాన్ని ఐక్యంగా నిలబెడతారు గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడతారని భావనతోని మహిళ రిజర్వేషన్ కావడంతోనే వారి సతీమణి గంగు ని ఏకగ్రీవంగా ఎంపిక చేయబడే విధంగా వార్డు సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవంగా ఎంపిక కావడం ఉప సర్పంచ్ కుటుంబం నుంచి వచ్చినటువంటి నర్సారెడ్డి ని ఏకగ్రీవంగా సభ్యులు అందరూ ఎంపిక చేసుకోవడం అందరిని అభినందిస్తున్నాను. వీరాపూర్ గ్రామ అభివృద్ధికి మీతో పాటు నేను కూడా తోడ్పడతానని అన్నారు.

## పైడిమడుగు గ్రామంలో బిజెపి ఎన్నికల ప్రచారం

**కోరుట్ల, డిసెంబర్ 08 ప్రజాజ్యోతి:** కోరుట్ల మండల కేంద్రంలోని పైడిమడుగు గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి బదుగు భూమేశ్వర్ గెలుపుకోసం బిజెపి నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆలేటి నరేందర్ రెడ్డి, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ పైడిమడుగు గ్రామ అభివృద్ధి దిశగా బిజెపి సంకల్పబద్ధంగా పనిచేస్తుంది. పారదర్శక పాలన, గ్రామంలో ప్రాథమిక సౌకర్యాల విస్తరణ, ప్రభుత్వం అందించే పథకాల సమర్థ వినియోగం ఈ లక్ష్యాల సాధనకు బిజెపి అభ్యర్థి బదుగు భూమేశ్వర్ కి విజయం అత్యంత అవసరం. గ్రామ ప్రజలు అభివృద్ధి పక్షం లో నిలిచి భూమేశ్వర్ ని సాధికారంగా గెలిపించాలని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.



# నేడు శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము లో విద్యార్థులకు మెమరీ పవర్ ఔషధ పంపిణీ

**జగిత్యాల టౌన్, డిసెంబర్08, (ప్రజాజ్యోతి).** జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు 2025 డిసెంబర్ 09 మంగళ వారం రోజున పుష్యమి నక్షత్రం పురస్కరించుకుని ఉదయం 9.00 నుండి 12 గంటల వరకు విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంపొందించే మెమరీ పవర్ ను పెంపొందించే ఔషధంను ఉచితంగా వితరణ చేయడం జరుగుతుంది అని శ్రీ సూర్య



దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే ఈ పుష్యమి నక్షత్రం సందర్భంగా ఉదయం 10 గంటలకు గోమాత పూజ నిర్వహించ బడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు విద్యార్ధిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు అని దేవాలయ అభివృద్ధి కమిటీ తెలిపారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన వీరాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్08, (ప్రజాజ్యోతి):** జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసిన వీరా పూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దిండిగాల గంగవ్వ రామస్వామి,ఉప సర్పంచ్ నర్సా రెడ్డి వార్డు సభ్యులు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్గిరినాగభూషణంఇంతియాజ్,చెట్పల్లి సుధాకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల,హాజీపూర రెండో వార్డ్‌లో కుక్కల బెడద ఉధృతం

**- ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురిత వార్తపై స్పందించిన మున్సిపల్ అధికారులు**




ప్రజాజ్యోతి

**కోరుట్ల, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** కోరుట్ల హాజీపూర రెండో వార్డ్‌లో వీధి కుక్కల బెడద తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన కథనం స్థానిక జనాభాలో ఆందోళనకు దారి తీసింది. పిల్లలు, వృద్ధులు నిర్భయంగా బయటికి రాలేని పరిస్థితులు నెలకొన్నాయని, రాత్రివేళల్లో కుక్కలు గుంపులుగా తిరగడంతో భయం వాతావరణం ఏర్పడిందని ప్రజలు పత్రిక ద్వారా తెగ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెంటనే స్పందించారు. సమస్యపై పూర్తి సమాచారం సేకరించిన మున్సిపల్ అధికారులు రెండో వార్డ్‌లో ప్రత్యేక బృందాన్ని పంపి కుక్కల పట్టింపు చర్యలు తీసుకునే పనిని ప్రారంభించారు. కుక్కల పెరుగుదలను అరికట్టేందుకు ప్రత్యేక డాగ్ క్యాచింగ్ టీమ్ ఏర్పాటు చేసి, తదుపరి రోజుల్లో శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) కార్యక్రమాన్ని వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.అలాగే, కాలనీ ప్రాంతాల్లో చెత్తను నిర?త సమయాల్లో ఇవ్వడం, మిగిలిపోయిన ఆహారాన్ని బయటపడేయకుండా ఉండటం, వీధుల్లో చెత్త పేరుకుపోకుండా ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుక్కల బెడదపై ఎవరైనా సమాచారం ఇవ్వాలనుకుంటే వెంటనే మున్సిపాలిటీని సంప్రదించాలని అధికారులు కోరారు.రెండో వార్డ్ ప్రజలు పత్రికలో సమస్యను వెలుగులోకి తేవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అధికారులు వెంటనే స్పందించడం మంచి నిర?యమని అభిప్రాయపడ్డారు.

# యువతకు అవకాశం ఇవ్వండి...అభివృద్ధిలో ముందుంచతాం

**-అభివృద్ధి మా బాధ్యత... ఆశీర్వదించండి సేవకులుగా పనిచేస్తాం**

**-తాండ్రియాల యువ సర్పంచ్ అభ్యర్థి జంగ శివాని రంజిత్**

**కథలాపూర్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):**" పాతతరం నాయకులను చూశారు, ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి, పల్లె తలరాతను మారుస్తాం" అంటూ వారు చేస్తున్న ప్రచారం, గ్రామంలో సరికొత్త చర్చకు దారితీస్తోంది. యువతకి అవకాశం ఇవ్వండి గ్రామానికి సేవకులుగా పనిచేస్తామని, లేడీ పర్సు గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని తాండ్రియాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి జంగ శివాని రంజిత్ ఓటర్లను కోరారు. సోమవారం గ్రామంలోని పలువురిని కలిసి ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పరిష్కారం కావాల్సిన సమస్యలపై అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు, మహిళా సంఘాలు,గ్రామస్తుల సలహాలు



సహకారంతో ముందుకు సాగుతామని,గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయో జనాలు అందేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు, శాంతి భద్రత కమిటీల ఏర్పాటు. ప్రజల సమస్యలపై గళమెత్తే నాయకులుగా ముందుటామన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి గెలిపించాలని శివాని రంజిత్ కోరారు. కార్యక్రమంలో నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కుటుంభం వారిచే అన్న ప్రసాద వితరణ




**జగిత్యాల టౌన్, డిసెంబర్08, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలో వైశ్య ఆధ్యాత్మిక కుటుంభం వారిచే సోమవారం రోజున వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జన్మ నక్షత్రమైన పునర్వసు రోజున ఆధ్యాత్మిక కుటుంబం ద్వారా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ పునర్వసు నక్షత్ర అన్న ప్రసాద దాత గా యాంసాని సంతోష్ అనుష దంపతులు సహాయ సహకారాలు అందించారు అని కమిటి సభ్యులు తెలిపారు.వీరికి వీరి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని కమిటీ సభ్యులు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బోనగిరి వాసు, ఎలిమిల్లి సాగర్, కమటాల శ్రీనివాస్, జిల్లా గంగాధర్, గుండ నాగరాజు , అనంతుల మహేష్ , పుత్తూరి గంగాధర్ ,పోకల పరమేష్, కట్కూరి చంద్రమౌళి గారు, గుండ నరేష్, కట్కూరి సంతోష్, బొల్లం పాపన్న,సూర శ్రీనివాస్ , జిల్లా ప్రకాష్ , యాంసాని శ్రీనివాస్, నాగమల్ల శ్రీనివాస్, కోటగిరి సంజయ్ గాంధీ, మోటూరి సంపత్ , ముక్క సత్యనారాయణ, కోటగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జోగన్ పల్లి గ్రామంలో బిజెపి ప్రచారం

**- సర్పంచ్ అభ్యర్థి బద్దం తిరుపతి రెడ్డికి నాయకుల మద్దతు**



**కోరుట్ల,డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** కోరుట్ల మండల కేంద్రంలోని జోగిన్పెల్లి గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి బద్దం తిరుపతి రెడ్డి గెలుపు కోసం బిజెపి నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు , రాష్ట్ర ఓబిసి మోర్చా రుద్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆలేటి నరేందర్ రెడ్డి , కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చడమే బిజెపి లక్ష్యమని, గ్రామ ప్రజలు తిరుపతి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి బిజెపి సర్పంచ్ విజయం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

# అఖిల భారత మానవ హక్కుల పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా గాజుల శ్రీనివాస్ నియామకం

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి):**



ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా స్థానిక నివాసి అయిన గాజుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ సురేష్ కుమార్ అధికారికంగా ఈ నియామకాన్ని ప్రకటించారు.మానవ హక్కుల పరిరక్షణ దిశగా జిల్లాలో సంస్థ కార్యకలాపాలను విస్తృతం చేయడంలో శ్రీనివాస్ పాత్ర కీలకమని చైర్మన్ పేర్కొన్నారు. గాజుల శ్రీనివాస్ నియామకం పట్ల ఆయన మిత్ర బృందం, స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బీర్ పూర్ మండలంలో హోరెత్తుతున్న ప్రచారాలు

# సర్పంచ్, వార్డు మెంబర్లకు గుర్తుల కేటాయింపుతో జోష్

**బీర్ పూర్, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల వాతావరణం తారస్థాయికి చేరుకుంది. సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించడంతో ప్రచారాలు ఊపందుకున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన వెంటనే బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి, వారికి గుర్తులను కేటాయించారు. గుర్తులు కేటాయించిన తర్వాత అభ్యర్థులు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇదివరకు తెరచాటున జరిగిన ప్రచారాలు ఇప్పుడు బహిరంగంగా, ఉధ ృతంగా సాగుతున్నాయి. **ప్రచారంలో వినూత్న పంథా:** అభ్యర్థులు సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు, సామాజిక మాధ్యమాలను విస్త ృతంగా ఉపయోగిస్తున్నారు. " మా గుర్తులు ఇవిగో " అంటూ తమ ఎన్నికల చిహ్నాలను వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. తమ గుర్తులకు సంబంధించిన స్టిక్కర్లు, సందేశాలు, చిన్నపాటి వీడియోలను ఫార్వర్డ్ చేస్తున్నారు. **సర్పంచ్, వార్డు మెంబర్ల గుర్తులు:** ఎన్నికల సంఘం సర్పంచ్ అభ్యర్థులకు 30, వార్డు మెంబర్లకు 20 ఉచిత గుర్తులను కేటాయించింది. **వీటిలో కొన్ని:** సర్పంచ్ గుర్తులు:



ఉంగరం, కత్తెర, బ్యాట్, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్‌పేస్ట్, బకెట్, మంచం, టేబుల్, కొబ్బరితోట, గాలి బుడగ, చెప్పులు, వజ్రం. **వార్డు మెంబర్ల గుర్తులు:** గౌను, గ్యాస్ స్టవ్, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ యాంటినా, పోస్ట్ డబ్బా, ఎలక్ట్రిక్ పోల్. అభ్యర్థులు తమకు కేటాయించిన ఉంగరం లేదా గ్యాస్ స్టవ్ వంటి గుర్తులను ఓటర్లకు సులభంగా అర్థమయ్యేలా వివరిస్తూ, వాటికి ఓటు వేయాలని కోరుతున్నారు. పల్లెల్లో ఎన్నికల ప్రచారం జోరందుకోవడంతో రాజకీయం రసవత్తరంగా మారింది.

## జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,50 మంది పోలీసు సిబ్బందితో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్

**జగిత్యాల రూరల్, డిసెంబర్08, ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేఛ్ఛ వాతవరణంలో సాగేందుకోసం ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనలు మేరకు డిఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో, సిఐ సుధాకర్ జగిత్యాల రూరల్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్సై మరియు 50 మంది సిబ్బంది ఆధ్వర్యంలో విస్త ృతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ ఫ్లాగ్ మార్చ్ జాబితాపూర్ మరియు లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రధాన జాబితా, పోలింగ్ కేంద్రాలు మరియు కీలక విభాగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు. ఈ సందరరేగా జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ "గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము అని అన్నారు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరూ స్వఛరేదంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని, ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు



జరిగినా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయిల్ 100 కి ఫోన్ చేయాలనితెలిపినారు అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## అబాకస్ స్టేట్ లెవెల్ కు ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 8ః**
ప్రఖ్యాత ఎన్జీవో సంస్థ విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ వారు అంకగణిత సమస్యలను క్యాలిక్యులేటర్, కంప్యూటర్ వంటి పరికరాలు లేకుండా అవలీలగా సాధించడానికి అబాకస్ అనే పూసల చట్రం ద్వారా విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ప్రతి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం పరకాల సి,హెచ్,స్ గ్రౌండ్ యందు జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని పి.క్రుతిక శ్రీ (ఐదవ తరగతి) పాల్గొని మొదటి బహుమతి సాధించి స్టేట్ లెవెల్ కు ఎంపికయ్యారు,ఈ సందరరేగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మరియు పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బ ృందం అభినందనలు తెలియజేశారు.

## తాటిపెల్లి గ్రామం అభివృద్ధి కి పాటు పడుతాను

### -నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి బొలిశెట్టి గంగిరెడ్డి



**జగిత్యాల రూరల్, డిసెంబర్ 08, ప్రజాజ్యోతిః**
జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామ సర్పంచ్ గా పోటీచేస్తున్న అభ్యర్థి బొలిశెట్టి గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి తన ఏకైక లక్ష్యం అని స్పష్టం చేశారు గ్రామంలో ఉన్న పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రతి కుటుంభం అభ్యున్నతి దిశగా క ృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నాను అని అన్నారు నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివ ృద్ధి కి అంకిత భావంతో పని చేస్తాను అని అన్నారు ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో వుంటూ గ్రామ సమస్యల పై ప్రత్యేక ద ృష్టి పెట్టుతాను అని తెలిపారు మీ ఆశీర్వాదమే నా బలం మీ నమ్మకం కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు గ్రామం యొక్క అభివ ృద్ధి కొరకు నేను ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా ఉంటాను అని తెలిపారు మీరు నిరయాత్మకము గా ఆలోచించి మీ యొక్క ఓటును నాకు కేటాయించిన కత్తెర గుర్తుమీద వేసి సర్పంచ్ గా నన్ను గెలిపించాలని కోరారు

# గజ..గజ

**- భారీగా పడిపోయిన కనిష్ఠ ఉష్ణోగ్రతలు**

**చలితీవ్రత పెరిగే అవకాశం**

**- జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన**

కరీంనగర్ బ్యూరో, డిసెంబరు 8 : వామ్మో... ఇదేమి చలి... రెండు, మూడు రోజులుగా చలి వెన్నులో వణుకుపుట్టిస్తోంది. చలికాలం ప్రారంభమైననాటి నుంచి ఇంత చలి లేదు... ఇప్పుడు మధ్యాహ్నం 12 గంటలకు కూడా చలి తీవ్రత తగ్గడం లేదు... ఇప్పుడే ఇలా ఉంటే జనవరి, ఫిబ్రవరిలో చలి తీవ్రత ఎలా ఉంటుందోనంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా జిల్లాలో చలితీవ్రత విపరీతంగా పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతూ ఆది, సోమవారాల్లో 12 డిగ్రీలుగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు చలితీవ్రత తట్టుకోలేకపోతున్నారు. మరో రెండు, మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలితీవ్రత మరింత పెరుగుతుందని, కనిష్ట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయే అవకాశాలున్నాయంటూ వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. సాధారణంగా చలికాలం ప్రారంభం నుంచే చలి రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. ఈయేడు ఇప్పటి వరకు చలి అంతగా లేదు. రెండు రోజులుగా చలితీవ్రత పెరుగుతూ వచ్చింది. దీనితో చలి తీవ్రతను తట్టుకునేందుకు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చలి తీవ్రతగా ఉండి మధ్యాహ్నం వేళల్లో కొంత తక్కువగా ఉంటుంది. ఆదివారం సాయంత్రం నుంచి చలితీవ్రత పెరుగగా సోమవారం రోజంతా చలి ఎక్కువగానే ఉండడంతో వృద్ధులు, పిల్లలు, మహిళలు, వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం తెల్లవారుజాము పొగమంచు కమ్ముకుంది. చలి ఎక్కువగా ఉండడంతో కూలీలు, కార్మికులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. చలిని తట్టుకునేందుకు మంటకాగడం, ఉన్ని దుస్తులను ధరించడం, చేతులకు, కాళ్లకు గ్లౌజులు వేసుకోవడం, ద్విచక్రవాహనదారులు మంకీ క్యాప్‌లుచ హెల్మెట్లు పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. మరో రెండు, మూడు రోజులపాటు చలితీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నందున తప్పనిసరి అయితే తప్ప రాత్రి వేళల్లో ఇళ్ళ నుంచి బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఒకవేళ రావలసి వచ్చినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు మరింత జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. చలి తీవ్రత పెరగడంతో ఉన్ని దుస్తుల వ్యాపారాలు ఊపందుకున్నాయి.